క్లుప్తంగా

గ్యాస్ ప్రమాదాలపై అవగాహన



మహిళలకు అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులు

ఓజిలి: ఇళ్లలో మహిళలు గ్యాస్ వినియోగించే సమయంలో జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని ఇన్‌చార్జ్ ఈఓపీఆర్డీ సిరాజ్ బాషా అన్నారు. ఓజిలి సచివాలయంలో మహిళలకు గ్యాస్ సిలిండర్ల వినియోగంపై ఆర్‌ఆర్ హెచ్‌పీ గ్యాస్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్యాస్ వినియోగించేటప్పుడు గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. గ్యాస్ పైపులను రెండేళ్లకు ఓసారి మార్చుకోవాలన్నారు. ఆర్‌ఆర్ హెచ్‌పీ గ్యాస్ నిర్వాహకుడు ముమ్మడి సుబ్బారావుయాదవ్, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసన్న, కార్యదర్శి సంధ్యా పాల్గొన్నారు.

పోషకాహారంతో తల్లీబిడ్డ ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

దొరవారిసత్రం: పోషకాహారం తీసుకుంటే తల్లీ బిడ్డా ఆరోగ్యంగా ఉంటారని వైద్యాధికారులు, ఐసీడీఎస్ అధికారులు తెలపారు. మంగళవారం తల్లంపాడు, తనియాలి, వేణుంబాకం గ్రామ సచివాలయాల పరిధిలోని పలు గ్రామాల్లో పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి తరుణ్‌సాయికుమార్ పాల్గొన్నారు.

రీ సర్వే రికార్డుల పరిశీలన



రికార్డులను పరిశీలిస్తున్న పూర్ణిమ

సైదాపురం: మండలంలోని సముద్రాలవారికండ్రిగ, జోగిపల్లి గ్రామాల్లో జరిగిన రీసర్వే రికార్డులను రీసర్వే డిప్యూటీ కలెక్టర్ పూర్ణిమ మంగళవారం పరిశీలించారు. నెల్లూరు డివిజన్ పరిధిలోని 6 మండలాల్లో రీసర్వే పూర్తి చేశామన్నారు. తహసీల్దార్ శ్రీనివాసులు ఉన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలన



జాబితాను పరిశీలిస్తున్న అధికారులు

దొరవారిసత్రం: వేణుంబాకం గ్రామంలో మంగళవారం రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మల్లికార్జున, రవి, లోకేష్ ఓటర్ల జాబితాను పరిశీలించారు. మరణించిన వారి పేర్ల తొలగింపుపై ఆరా తీశారు. తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, ఆర్ఐ ప్రవీణ్‌రాయల్ ఉన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన



రక్తదానం చేస్తున్న యువకులు

కలువాయి: గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని కలువాయి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. యువకులు స్వచ్ఛందంగా పాల్గొని 63 యూనిట్లు రక్తదానం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు వారికి వీటిని అందజేసినట్లు ఎన్‌సీసీ అధికారి పెంచల పుల్లయ్య తెలిపారు. హెచ్‌ఎం అబ్బాస్ అలీ, మల్లికార్జునరెడ్డి, భార్గవ, చిన్నయ్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఫలసరుకులు పంపిణీ



సరుకులు అందజేస్తున్న రోహిణి

గూడూరురూరల్: పట్టణంలోని త్యాగరాజవీధిలో వెలసిన శ్రీకల్యాణ వీరభద్రస్వామి దేవస్థానంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్‌వీల్, ఆంధ్రమహిళా మండలి సహకారంతో మంగళవారం దివ్యాంగులకు ఫలసరుకులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఆంధ్రమహిళా మండలి గౌరవాధ్యక్షురాలు డాక్టర్ సి.రోహిణి దివ్యాంగులకు నెలకు సరిపడా ఫలసరుకులను అందజేశారు. దాత సౌందర్యమ్మ, క్లబ్ అధ్యక్షురాలు విష్ణువందన, జమునమ్మ, స్నేహలతారెడ్డి, ఎస్.లక్ష్మి, రెడ్ సంస్థ అధ్యక్షుడు జానా సుధీర్, శ్రీనివాస ఆచారి, పల్లం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గురుదేవోభవ

- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
- ఉత్తమ టీచర్లకు సత్కారం
- సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులు



చిల్లకూరులో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్డీఓ

చిల్లకూరు: తల్లి, తండ్రి తరువాత గురువులకు స్థానం కల్పించారని, గురువులను గౌరవించిన వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారని గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ అన్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం చిల్లకూరు గురుకుల పాఠశాలలో గురుపూజోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి గురువు బోధించే విషయాలను గుర్తుంచుకుని క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. అనంతరం గురువులను సత్కరించారు. ప్రిన్సిపల్ మీరాసాహెబ్, పీడీ శ్రీరేష్ పాల్గొన్నారు.

పెళ్లకూరు: మండలంలోని పెళ్లకూరు, నెలబల్లి, చెంబేడు, చిల్లకూరు, పాలచ్చూరు, దొడ్లవారిమిట్ట, పునబాక, తాళ్వాయిపాడు తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే ఎమ్మార్సీ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన హరి, రామకృష్ణ మురళి, శంకరయ్య, మంజువాణి, భాస్కర్, విజయసాయిలు, శశికళ, డోరతివయోలా, రవిచంద్ర, శివప్రసాద్, రత్నమ్మలను ఘనంగా సన్మానించారు. ఎంఈఓ సుబ్రమణ్యం, ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ ప్రిస్కిల్లా, సర్పంచ్ వాణి పాల్గొన్నారు.

కోట: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో రాధాక్రిష్ణన్ విగ్రహానికి హెచ్‌ఎం సురేంద్రబాబు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ఎమ్మార్సీ భవనంలో ఉత్తమ టీచర్లుగా ఎంపికైన వారిని తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ భవానీ, ఎంఈఓ మస్తానయ్య సన్మానించారు. ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ఓజిలి: స్థానిక ఎమ్మార్సీలో ఉత్తమ ఉపాధ్యాయులు అంజమ్మ, జగదీశ్వరి, ప్రభావతి, కృష్ణమరాజు, రవి సూదన్‌రాజు, హిమజ, మల్లికార్జున, నాగేశ్వర్‌రాజు, వసంతకుమార్‌లను సన్మానించారు. అలాగే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కురుగొండ ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బాలయ్యను సత్కరించారు. ఎంఈఓ శైలజా, తహసీల్దార్ శివరామసుబ్బయ్య, ఎంపీడీఓ రజనీకాంత్, జెడ్పీటీసీ రవీంద్రరాజు పాల్గొన్నారు.

దక్కిలి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన రమణయ్య, సీహెచ్ సుధాకర్, బాలసుబ్రమణ్యం, జయచంద్ర, తేజోవర్మ, గౌతమ్‌లను ఘనంగా సన్మానించారు. ఎంపీపీ రాజశేఖర్, ఎంఈఓలు వెంకటేశ్వర్లు, జగదీష్ పాల్గొన్నారు.

నాయుడుపేటటౌన్: పట్టణంలోని మహాత్మ జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి విగ్రహాలకు బీసీ సంక్షేమ సంఘం నాయకులు పుష్పాంజలి ఘటించారు.

కలువాయి: ఎంపీడీఓ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కొల్లపనేని శ్రీనివాసులు, కందలగడ్డ భాస్కర్, తిరుపతమ్మలను ఘనంగా సన్మానించారు. జెడ్పీటీసీ అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ లక్ష్మీదేవి, ఎంపీడీఓ నారాయణ, విద్యాధికారులు బాలకృష్ణారెడ్డి, శేషగిరిరావు హాజరయ్యారు.

సూళ్లూరుపేట రూరల్: కోటపోలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు రవికుమార్, అంకయ్య, శివకుమార్‌లను సత్కరించారు. హెచ్‌ఎం ఇంద్రజిత్, పీఈటీ భాస్కర్ పాల్గొన్నారు.

చిల్లకూరు(చిట్టమూరు)/వాకాడు: మెట్టు జెడ్పీ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు రాజ్‌కుమార్, వెంకటరెడ్డిపాళెం ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు కొండా ప్రసన్న, నాయుడుపేట ఎల్‌ఏ సాగరం ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయిని బాలాజీకవిత, మావిళ్లపాడు ఆదర్శ పాఠశాలకు చెందిన లావణ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా తిరుపతిలో అవార్డు తీసుకున్నారు.

దొరవారిసత్రం: తొగరాముడి ఎస్సీ కాలనీ, సిద్ధాపురం ఎస్టీ కాలనీ, తల్లంపాడు ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు రామ్మోహన్‌రావు, శ్రీనివాసరావు, వి. శ్రీనివాసరావును ఎంపీడీఓ కార్యాలయంలో సత్కరించారు.

గూడూరురూరల్: మండల పరిషత్ కార్యాలయంలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన సలీమ్ అహ్మద్, శశికళతోపాటు మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కోటేశ్వరరావు, గీతా థెరిసా, మస్తానయ్య, విజయ, సంపూర్ణమ్మ, రమేష్‌బాబు, అబ్దుల్ కలీమ్, వెంకటకృష్ణలను ఘనంగా సత్కరించారు. ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు, ఎంఈఓలు సనత్‌కుమార్, కాంచన పాల్గొన్నారు.

రాపూరు/సైదాపురం: రాపూరు మండలంలో 12 మంది, సైదాపురంలోని 13 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ ప్రసన్న, ఎంఈఓలు శ్రీనివాసులు దాయాకర్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తడ: స్థానిక విద్యాశాఖాధికారి కార్యాలయంలో గురు పూజోత్సవం చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన చెంచురామయ్య, శారద, రాజేశ్వరిని ఘనంగా సన్మానించారు. ఎంఈఓ మల్లిఖార్జున రావు, ఎంపీపీ రఘురెడ్డి పాల్గొన్నారు.

వెంకటగిరిరూరల్: స్త్రీశక్తి భవనంలో ఉపాధ్యాయులు నాగభూషణమ్మ, వేణమ్మ, ఆదిలక్ష్మి, రమేష్, రఫీ, బుజ్జమ్మలను ఎంపీపీ తనుజారెడ్డి, ఎంఈఓ వెంకటేశ్వర్లు సన్మానించారు. బంగారుపేట బీసీ పాఠశాల ఉపాధ్యాయుడు కృష్ణయ్యను అభినందించారు.



పెళ్లకూరులో..



కోటలో రాధాకృష్ణన్ విగ్రహానికి నివాళి



ఓజిలి: ఉత్తమ ఉపాధ్యాయినికి సన్మానం



తడ: సన్మానం అందుకుంటున్న ఉత్తమ ఉపాధ్యాయులు



వెంకటగిరిలో..



దక్కిలిలో..



చిల్లకూరు: ఉపాధ్యాయులకు సన్మానం



చిట్టమూరు: అవార్డు అందుకున్న రాజ్‌కుమార్



సూళ్లూరుపేటలో..



కోట: గురువులకు సన్మానం



కలువాయిలో..



రాపూరులో..



గూడూరు: కోటేశ్వరరావుకు సన్మానం



మావిళ్లపాడు ఆదర్శ పాఠశాల టీచర్ లావణ్య



డీవీ సత్రంలో..



అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం



సచివాలయం, ఆర్బీకేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ బల్లి కల్యాణచక్రవర్తి

- ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు
- కోటలో ప్రభుత్వ భవనాలు ప్రారంభం

కోట: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. కోట పట్టణంలో రూ.79 లక్షలతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక గూడూరు నియోజకవర్గంలో రూ.71 కోట్లు వెచ్చించి రోడ్లు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రూ.50 కోట్లతో ప్రభుత్వ ఆస్పత్రికి అదనపు భవనాల నిర్మాణం, ఏరియా హాస్పిటల్‌తో పాటు కోట, వాకాడులో సీహెచ్‌సీల ను అభివృద్ధి చేశామన్నారు. సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ క్లినిక్‌ల నిర్మాణానికి 217 భవనాలకు రూ.56 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు.

కోట మండలంలో నాడు–నేడులో రూ.9.18 కోట్లు వెచ్చించి 57 పాఠశాలలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్సీ బల్లి కల్యాణ చక్రవర్తి మాట్లాడుతూ.. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకున్నారన్నారు. ఎన్‌డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓ కిరణ్‌కుమార్, సంపత్‌కుమార్ రెడ్డి, సర్పంచ్ వెంకటరమణమ్మ, ఎంపీటీసీ మొబీన్ పాల్గొన్నారు.

నేడు 23, 24 వార్డుల్లో గడప గడపకు..

వెంకటగిరిరూరల్: మున్సిపాలిటీ పరిధిలోని 23,24 వార్డుల్లో బుధవారం ఉదయం 6.30 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుంది. వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆయా వార్డుల్లో పర్యటించనున్నారు.

13న మండల సర్వసభ్య సమావేశం

గూడూరురూరల్: మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 13వ తేదీ ఉదయం 10.30 గంటలకు సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఎంపీపీ బూదూరు గురవయ్య అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష ఉంటుందని చెప్పారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

పౌష్టికాహారంతో రక్తహీనత దూరం

చిల్లకూరు: పోషకాహారంతో రక్తహీనతను నివారించవచ్చని ఐసీడీఎస్ సీడీపీఓ మెహబూబా తెలిపారు. ఏరూరు పంచాయతీ అల్లీపురం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఆకుకూరలు, పాలు, గుడ్లు తీసుకోవాలని సూచించారు. ఏసీడీపీఓ జ్యోతి, సూపర్‌వైజర్ జ్యోతి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చిల్లకూరు: మండలంలోని గుత్తవారిపాళెం వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. బాలాయపల్లి మండలం మన్నూరు గ్రామానికి చెందిన శశాంక్ ఎన్‌బీకేఆర్ కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. ఇంటి నుంచి బైక్‌పై కళాశాలకు వెళుతున్నాడు. గుత్తావారిపాళెం వద్ద కొండగుంటకు చెందిన శ్రీను బైక్‌పై వస్తూ ఇద్దరూ ఢీకొన్నారు. గాయపడిన ఇద్దరిని గూడూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

మంచి చేశాం.. ఆదరించండి



మహిళల సమస్యలు తెలుసుకుంటున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

–నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

రాపూరు: ప్రజా శ్రేయస్సుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని.. ఆదరిస్తే మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాపూరు మండలం పెనుబర్తి సచివాలయ పరిధిలోని నాగవారిపల్లి, పెనుబర్తి గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నవరత్న పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. లబ్ధిదారులు తమ పార్టీని ఆదరించాలని కోరారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటుతో గ్రామీణ ప్రజలకు ఎంతో సౌకర్యాంగా ఉందన్నారు. మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తిన పట్టాభిరామిరెడ్డి, పాపకన్ను దయాకర్‌రెడ్డి, లీలామోహన్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి, దందోలు నారాయణరెడ్డి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.


వైభవంగా శివపార్వతుల కల్యాణం

చిల్లకూరు: తూర్పు కనుపూరులోని ముత్యాలమ్మ ఆలయంలో మంగళవారం శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం పర్యవేక్షణలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్ల కల్యాణం శాస్త్రోక్తంగా జరిగింది. తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. పెళ్లి కాని యువతీ యువకులకు తలంబ్రాలు పంపిణీ చేశారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్‌పర్సన్ సిద్దారెడ్డి ఇంద్రసేనమ్మ, ఆలయ ఈఓ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.



శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

విద్యా రంగానికి పెద్దపీట



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

–సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట: విద్యారంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులుకు ప్రత్యేక గుర్తింపు రావడానికి సీఎం కృషి ఎంతో ఉందన్నారు. నాడు–నేడుతో పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దారని చెప్పారు. అధునాతన గదులు, తాగునీటి వసతి, అదనపు గదులు, క్రీడా ప్రాంగణాలు, పుస్తకాలు, షులు, వంటి విద్యా సామగ్రితో పాటు మౌలిక వసతులు కల్పించిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. విద్యార్థులకు మనమిచ్చే ఆస్తి ఏదైనా ఉందానని అడిగితే చదువేనని గర్వంగా చాటి చెప్పే నేత వైఎస్ జగన్ అని చెప్పారు. ప్రభుత్వం ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను గుర్తించి అవార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులగా ఎంపికైన వాటంబేటి పద్మావతమ్మ(మఢపలం), రమణమ్మ, (గొర్రపల్లిగుంట), శంకరయ్య(మర్లపల్లి), మధుసూధన్‌రావు(జనరల్ పాఠశాల), క్రిష్ణపట్నం వెంకటేశ్వర్లు (రామారెడ్డికండ్రిగ)లను సత్కరించారు. ఎంఈఓ బాణాల మునిరత్నం, నాయకులు సుబ్రమణ్యంరెడ్డి, వెంకటక్రిష్ణారెడ్డి, మాధవరెడ్డి, కిషోర్ యాదవ్, జయరామయ్య పాల్గొన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన మహిళ మృతి

నాయుడుపేటటౌన్: పట్టణంలోని కొత్త బీడీ కాలనీలో ఆత్మహత్యకు యత్నించిన మహిళ చెన్నై వైద్యశాలలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందింది. ఎస్ఐ కృష్ణయ్య వివరాల మేరకు..బీడీ కాలనీకి చెందిన హనీఫ్‌తో చెన్నైకు చెందిన షేక్ రంజాని (30)తో పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. హనీఫ్ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కొంత కాలంగా హనీఫ్ ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో జీవనం కష్టతరంగా మారింది. దీంతో రంజాని చెన్నైలో ఉన్న పుట్టింటికి వెళ్లిపోదామని భర్తను కోరింది. అందుకు భర్త నిరాకరించడంతో మనస్తాపం చెందిన రంజాని గత నెల 31వ తేదీ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం చెన్నైకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి మృతి చెందింది. మృతురాలి తల్లి హాఫీసా బేగం మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ కృష్ణయ్య, హెడ్ కానిస్టేబుల్ నరసింహులు చెన్నై ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళ్లి కుటుంబ సభ్యుల వాగ్మూలం తీసుకున్నారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



చెన్నై వైద్యశాలలో వివరాలు సేకరిస్తున్న ఎస్ఐ కృష్ణయ్య